స్థానభ్రంశము చెందితే రాణించని వస్తువులలో నరుడూ ఒకడు. ఆ సంగతి చిన్నప్పుడు సూన్నాణ చదువుకున్నాడు. అయితే ప్రస్తుతం అతను ఆ విషయం మర్చిపోయాడు; కనుకనే అంత అవమానం పొందాడు. మానవుడికి స్వతహాగా సంక్రమించిన స్వభావాల్లో తన మీదనే జాలి పడటం అతిముఖ్యమైనట్టిది. ప్రస్తుతం సూన్నాణ ఆ స్థితిలో వున్నాడు.

బాగా పెరిగి దుబ్బులాగా అయిన గడ్డం. అస్థిపంజరం వలె అయిన శరీరం. నరాల్లో నీరసం. కడుపులో ఆకలి. చిరిగి పేలికలయి మురికిపోడుతున్న బట్టలు. అసహ్యంగా వాసన వేస్తున్న శరీరం. లోతుకుపోయి గాజు బుడ్డవలె మెరుస్తున్న కనులు. తన అవతారాన్ని ఇప్పుడు తనే గుర్తుపట్టలేడు సూన్నాణ. అతనికి కర్మ ఫరిపాకం వలన సంక్రమించిన అవతారం అది!

గేటు ముందున్న గూర్ఖా సూన్నాణ వంకే క్రూరంగా చూస్తున్నాడు. ఆ చూపు సూన్నాణ నరాలు నొణికించి గజ గజా లాడిస్తున్నది.

గేటుకి కొత్తగా రంగులు వేయించి నట్టుంది. మేడమీద మరో అంతస్తు వెలిసింది కొత్తగా. అంతకు ముందు ఆ మేడకి లేతాకు పచ్చరంగు వుండేది. ఆ రంగు పోయి ఎర్రరంగుని కొత్తగా అలంకరించుకుంది మేడ.

గేటు దగ్గర 'కాంపౌండు వాలు' చలువ రాతి పలక మీద నిక్షిప్తమయి బంగారు తళుకు వేసిన అక్షరాలు వెలుగుతున్నాయి— 'సుభద్రా నివాస్' సూన్నాణకి ఆశ్చర్యమనిపించింది! అతనికి తెలిసినంత వరకూ ఆ మేడ పేరు వేరుగా వుండాలి. ఆ మేడని సూన్నాణే కట్టించాడు. అసలు అందులోని ప్రతి అంగుళమూ శ్రద్ధ తీసుకుని నిర్మింప చేశాడు సూన్నాణ. అది సూన్నాణ స్వార్జితంలో కట్టుకున్న మేడ. తన ఆశల్ని, ఆలోచనల్ని కలబోసి జాగ్రత్తగా కట్టుకున్నదది. సూన్నాణ భార్యపేరు రాధమ్మ. ముప్పటయిన అక్షరాల్ని ఎంపిక చేసి 'రాధామందిర్' అని పేరు పెట్టుకుని, ఆ పేరు రాయి మీద చెక్కించి కాంపౌండు గోడలో అదే చోట అమర్చించాడు సూన్నాణే దగ్గిరుండి స్వయంగా ఒకనాడు.




మరి అట్లాంటిది ఆ ఫలకంపోయి; దానిస్థానంలో కొత్తది చోటు చేసుకుంది. అది ఎట్లా జరిగిందో, ఎప్పుడు జరిగిందో సూన్నాణకి తెలియదు.

సూన్నాణకి కళ్ళవెంట [illegible] తిరిగింది.

గుండెలు బాధతో ఆక్రోశించాయి—

కడుపులో పేగులు ఆవేదనతో మెళ్ళు తిరిగాయి.

చాలాకాలం తర్వాత ఎంతో వుత్సాహంగా, ఆప్యాయత నింపుకున్న గుండెతో ఆ ఇంట్లోకి అడుగు వెయ్యబోయిన మూన్నాణని గేటుదగ్గర గూర్ఖా అటకాయించి అరగంట కాలేదు, ఇంకా.

సరిగ్గా అప్పుడే బొయ్యమని చప్పుడు చేస్తూ వచ్చింది అందమయిన కారు. ఆ కారు మూన్నాణకి బాగా తెలుసు. అందులో కూర్చునే మూన్నాణ గతంలో అనేకసార్లు ఆ మేడ ఆవరణలోకీ, బయటికీ వెళ్ళాడు.

ఆ కారులో వెనక సీటులో చేరబడి కూర్చున్న మనిషి— ఆ మనిషి మూన్నాణని చీత్కారంగా చూశాడు. పురుగుని చూసినట్టు చూశాడు. 'నాన్నా!' మూన్నాణ పిల్చాడు. ఆ పిలుపుని 'అతను' విన్పించుకోలేదు.

'ఏయ్! అడ్డులే.' గూర్ఖా గదమాయించాడు.

'నేను. నేను. నన్ను లోపలకు పోని' మూన్నాణ గొణిగాడు.

'అరే. 'పాగల్' లెమ్మంటుంటే— నిన్ను కాదూ!' మెడపట్టుకుని ఇవతలకి ఈడ్చాడు గూర్ఖా మూన్నాణని.

కారు లోపలికి వెళ్ళిపోయింది.

మూన్నాణని ఈడ్చుకుని దూరంగా తీసుకెళ్ళి వదిలేశాడు గూర్ఖా.

'అరేయ్! నా మీద చెయ్యి వెయ్యటానికి ఎన్ని గుండెలు! నేను ఈ ఇంటి యజమాన్నిరా.' మూన్నాణ కీచు గొంతుతో అరిచాడు.

'అరె 'పాగల్.' నువ్వు యజమానివా? బద్మాష్. సలామలేకుం యజమాన్కి.' అంటూ ఒంగదీసి దబ దబమని గుద్దాడు గూర్ఖా. 'మరలా ఆ మాట అన్నావా? ఖంపేస్తాను' అని గర్జించాడు.

మూన్నాణకి నోరు పెగిలిరాలేదు. కళ్ళ వెంట నీరు జల జల కారింది.

ఆకలికి పేగులు అరిచాయి.

'మరలా గేటు దాపుకి వచ్చావో ప్రాణాల్తీస్తా మళ్లా. జాగర్తగా బేవాకూఫ్.' అని హెచ్చరించి మూన్నాణని ఎత్తి కుదేసి, గూర్ఖా తిరిగి గేటువద్దకు వెళ్ళిపోయాడు.

సూర్యుడు పైకొచ్చాడు. ఎండ కర కర లాడ్తూంది.

వచ్చే కార్లు వస్తున్నాయి. పోయే కార్లు పోతున్నాయి. గూర్ఖాగాడు కార్లకి సలాంలు కొడ్తున్నాడు. మూన్నాణవంక ఖంపేస్తానన్నట్టు చూస్తున్నాడు.

తన పిల్లలు ఏమయ్యారు? తన భార్య ఎట్లా వుంది? అసలు తనకేమయింది? ఈ ప్రశ్నలు మూన్నాణని వుక్కిరి బిక్కిరి చేశాయి.

నీరసంగా నడిచి వీధి కొళాయి దగ్గరకి వెళ్లి కడుపునిండా నీళ్ళు తాగేడు మూనాణ. ఇంతలో బ్రరుమని వచ్చరంగు కారు దూసుకువచ్చి గేటు ముందు ఆగింది. గూర్ఖా సలాములు చేస్తూ గేటు తీస్తున్నాడు. ఆ కారులో తళ తళ దుస్తులలో విలాసంగా కూర్చుంది ఒకామె. ఆమె ప్రక్కన ఒదిగి కూర్చున్న ముసలామె! ఆమెని గుర్తించాడు మూన్నాణ. ఆమె! ఆమె మూన్నాణకి బాగా తెలుసు!

కొండంత బలం తెచ్చుకుని అటు పరుగు పెట్టాడు మూన్నాణ.

'ఇదిగో! విన్నే. నన్ను గుర్తించలా?' అని అరిచాడు, కీచుగా.

కార్లో కూర్చున్న ముసలామె తల తిప్పి అతన్ని చూసింది. ఆమె ఏదో అనబోయేంతలోనే కారు కదిలి బ్రరున లోపలికి దూసుకుపోయింది.

నిరాశగా వెనక్కి తిరిగేడు మూనాణ.

పిచ్చెక్కినట్టు ఘోష పెట్టింది మనస్సు.

నీరసంగా అడుగులువేసి మేడకి దూరంగా వెళ్ళిపోయాడు మూనాణ.

రోడ్డుమీద కార్లు, బస్సులు, టాక్సీలు — తీరికలేనట్టు విపరీతమయిన వేగంతో దూసుకుపోతున్నాయి. ఎవరో తరుముకు వస్తున్నట్లు మనుషులు గబ గబా నడిచి పోతున్నారు. షాపులు కళ కళ లాడుతున్నాయి. హోటళ్ళునిండా మనుషులు కిటకిటలాడుతున్నారు జనం. నేల ఈనినట్టు విపరీతమయిన జనం!

పక్కవాడిని గురించి ఆలోచించే ఓపికా, తీరికా ఎవరికీ వున్నట్టు లేదు. మూన్నాణ ఆ పరిస్థితిలో తన గోడు ఎవరికి చెప్పుకునేట్టు? ఎవరు వింటారని?

తను ఎవరికీ అవసరంలేదు. తన కొడుకు తనని ఛీత్కారించాడు! పాతికేళ్ళు సంసారం చేసినా భార్య తనని గుర్తించనట్టు వెళ్ళిపోయింది! తన బ్రతుకు అడివి బ్రతుకయింది. తను ఎవరికీ కాకుండా మిగిలిపోయాడు!

ఈ ప్రపంచంలో ఎవరికెవరు?

అదేమాట ఇరవై సంవత్సరాల క్రితం తానే అన్నాడు, తన నోటితోనే.

'బాబూ! నా ఆశలన్నీ నీ మీదే పెట్టుకున్నాను. నీ తెలివితేటలవలన నువ్వు పైకి వచ్చావు. నాకు చాలా సంతోషంగా వుంది. ఇక తమ్ముళ్ళని, చెల్లెళ్ళని ఉద్ధరించి నన్నూ మీ అమ్మనీ కడతేర్చవలసిన బాధ్యత నీదే నాయనా' అన్నాడు.తన ముసలి తండ్రి, తనకి జన్మ ఇచ్చిన తండ్రి,తన అస్తిత్వానికి కారణభూతుడయిన కన్నతండ్రి!

అప్పుడు తన వ్యాపారం ఉచ్ఛస్థితిలో వుంది. చేతినిండా డబ్బు, సంఘంలో పరపతి. హోదా, తల్చుకుంటే 'అది' తనకొక లెక్కలోది కాదు. ఒకరకంగా చూస్తే అది తన బాధ్యత కూడా.

కాని స్వార్థాన్ని ప్రక్కకినెట్టి బాధ్యతని నెత్తిన వేసుకోటానికి మనిషికి ఉదారమయిన హృదయం కావాలి. మంచి మనస్సు వుండాలి. అయితే అప్పుడు తనని నడిపించింది తన స్వార్థం. తన భార్య 'ఆ విషయం'లో ఎంతగానో ప్రయత్నించి తన మనస్సు మార్చాలని చూసింది. తనే బిగుసుకు పోయాడు. 'నీకెందుకు? నోర్మూయ్యి'అని భార్యని విదిలించి కొట్టాడు. పాపం! తన తండ్రి ఎంతగానో బాధపడి వెళ్లిపోయాడు.

మనిషికి రెక్కలు రాగానే— తన కాళ్ళమీద తను నిలబడే స్తోమతు రాగానే— చిత్రంగా మారిపోతాడు. స్వార్థంతో కూడిన ఆ మార్పు పాషాణ సదృశంగా అవుతుంది. చిత్రం! ఆ మనిషేపుట్టగానే కేరుమంటూ తల్లికోసం వెతుక్కుంటాడు. అది అవసరం.

ఆ తల్లి తన బిడ్డకోసం ఏ త్యాగం చెయ్యటానికయినా సిద్ధపడుతుంది. అది స్వార్థంతో కూడిన నిస్వార్థం. కాలం గిరున తిరగగా. మనిషి శారీరకంగా మానసికంగా ఎదిగినాక, కొంత వయస్సు వచ్చేసరికి అతని ఆలోచనల్లో పరిణతి కనపడుతుంది. ప్రపంచాన్ని అర్థం చేసుకుంటున్న

కొద్దీ మనస్సుకున్న ఆ పరిధి సంకుచిత మవుతుంది.

ఒక దశవరకూ, నేను నా తల్లి తండ్రులు, నా అన్న దమ్ములు, నా అక్కచెల్లెళ్లు అని ఆలోచిస్తాడు మనిషి. తర్వాత ఒక విచిత్రమయిన పరిణామంతో మనిషి ఆలోచనలు పూర్తిగా మారిపోతాయి. కొత్త నీటికి పాతనీరు కూడా కొట్టుకుపోయినట్టు కొత్త ఆలోచనలు పాత ఆలోచనల్ని పూర్తిగా నామరూపాలు లేకుండా చేస్తాయి.

ఆ పాత కొత్తల మధ్య సంఘర్షణే జీవితంలో కొత్త మలుపులు తీసుకుంటుంది. బాధ్యతల్ని పక్కకినెట్టి కర్తవ్యానికి కత్తిరింపులు చేసుకుంటాడు.

అప్పట్నుంచి ఆ మనిషే నేను, నా భార్య, నా పిల్లలు అని ఆలోచిస్తాడు.

ఆ దశలో కొంతకాలం గడిచేక మరలా కొత్త వచ్చి పాతని తుడిచేస్తుంటే ఆ మనిషే విపరీతంగా బాధ పడతాడు. అయినా తప్పదు. నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అని అంతా ఆ నీరజాక్షుడి లీల!

అంతా మిధ్య.

ఏదీ శాశ్వతంగాదు.

విచిత్ర మేమిటంటే అశాశ్వతమని బుజా

## సరిహాసన

వమే వరకూ మనిషి తనూ, తన నమ్మకాలూ, తన ఆలోచనలూ శాశ్వత మనుకుంటాడు. తన నమ్మకాలు వమ్మయిన రోజున ఎంతో బాధపడి ఆక్రోశిస్తాడు. మనిషి మిధ్యలోపడి కొట్టుకుంటున్నాడన టానికి ఇది ప్రబల నిదర్శనం.

'నేనూ, నా తలిదండ్రులూ, నాతోడ బుట్టినవాళ్లూ' అనుకున్నా ఆ నమ్మకం ఎట్లా మిధ్య అయిపోయిందో అల్లాగే మిధ్య అయిందని సరిపెట్టుకోటానికి మనిషి సుతరామూ ఒప్పుకోడు. అదే మాయ! మనసులోని గిజిగాని గజిబిజి!

కనుల పొరలు విడిపోవు. నిజం కళ్ళెదుట నిల్చినప్పుడు నాన్నవాన్ని అంగీకరించలేక బాధపడటంలోనే బుజానవ్వుతుంది మనిషి పడి కొట్టుకుంటుంది మాయలో నేనని!

మనిషి ఇంత స్వార్ధపరుడుగా ఎందుకు మారతాడు? అన్న ప్రశ్న వస్తుంది. అప్పుడు ఆ ప్రశ్న ఇంకొకడికి వెయ్యటమే గాని ఒకసారి గతంలోకి తొంగిచూసి తనని తానే ప్రశ్నించుకోడు ఆ మనిషి. అదే చిత్రం! ఏ విషయాన్నయినా తన కోణం

లోంచి తప్ప మరో కోణం లోంచి చూడ టానికి మనిషి అంగీకరించక పోవటమే ఆ వ్యధకి కారణం.

సూర్నారాణ తడబడుతూ పెద్ద బజారుకి వచ్చాడు.

ఆ బిల్డింగుముందు కార్లు బారులుగా తీర్చి వున్నాయి.

పైన పెద్ద పెద్ద అక్షరాల్లో కొట్టొచ్చినట్టు కన్పిస్తుంది. 'సూర్యనారాయణ & సన్సు.' అన్న బోర్డు. అల్లాగే నిలబడి ఆ బోర్డువంకే పరీక్షగా చూశాడు సూర్నారాణ, చాలా సేపు.

ఆ అక్షరాల్ని మళ్లీ చదివాడు. అదేమిటి? తను పొరపడ్డాడా?!

'సత్యనారాయణ & సన్సు'! తనకళ్లే తనని ఎంత మోసం చేశాయి?!

తన పెద్ద కొడుకు సత్యనారాయణ ఎంత పనిచేశాడు! వాడు ఆఖరికి కంపెనీ పేరు కూడా మార్చేశాడా? ఎంత ద్రోహం!

అదేమాట ఒకనాడు లక్షింపతి తన నుద్దేశించి అన్నాడు.

వ్యాపారంలో దొంగ లెక్కలు చూపి ఇంకా లక్షింపతి వాటా క్రింద బాకీంకి లక్షన్నర రూపాయలు కట్టాలని తను నిష్కర్షగా చెప్పినప్పుడు, లక్షింపతి కన్నీళ్లు పెట్టుకుని కుమిలిపోతూ ఆ మాట అన్నాడు. కాని తను ఏం చలించలేదు.


అది వ్యాపార సరళి.

'ప్రక్కవాడి నెత్తి మీద చెయ్యి నువ్వు పెట్టకపోయావో, ఒకనాటికి వాడే నీ నెత్తిన చెయ్యి పెడతాడు' అన్న సూక్తి తనకి బాగా వంటపట్టింది.

అవును. లక్షింపతి తనవల్లనే సర్వ నాశనం అయ్యాడు. అతను నాశనం కాకపోతే తను పైకి రావటం జరిగివుండేది గాదు. అది పద్ధతి.

అయితే తన కొడుకే తనకింత ద్రోహం చెయ్యటమా? వాడికోసం తను ఎంత త్యాగం చేశాడు! రాత్రీ పగలూ తనకి సుఖం అంటే ఏమిటో మరిచి తను ఎంత కష్టపడి సంపాదించాడు! ఎవరికోసమని ఇన్ని పాపాలు చేశాడు! ఇన్ని చేసిన తనకి తన కొడుకు ఈ రకంగా ఇచ్చాడు గుర్తింపు?

వేడిగాలి ఈ చెవినుంచి ఆ చెవికి కొడ్తున్నది.



ఎండ మండుతూంది.

కాళ్ళు నిప్పుల్లో పెట్టినట్టు మండుతున్నాయి. పాదాలు బొబ్బలు ఎక్కుతున్నాయి. రోడ్డు ప్రక్కనున్న చెట్టు నీడకి నడిచాడు సూర్నాణ.

ఆ చెట్టు కింద ఒక ముష్టివాడు తాను అడుక్కొని సంపాదించుకున్న రొట్టె ముక్కని కొరికి 'ఆబ'గా తింటున్నాడు.

'అన్నా!' సూర్నాణ దీనంగా పిల్చాడు, అతన్ని.

ముష్టివాడు తలెత్తి ఏంటన్నట్టు చూశాడు.

'ఆకలి మండిపోతా వుంది. నాక్కూడా ఏమన్నా పెట్టవూ?' ఆ అభ్యర్థనలో ఎంతో వేడికోలు. ప్రాణం కొరుకుడు పడి పోతున్నప్పటి జీవుడి బాధ.

'ఆకలి మండిపోతుందా? ఏడవలేక పోయావ్! అంత భరించలేనివాడివి ఎండులో నన్నా పడి చావలేకపోయావ్?' — ఈ మాటలు సూర్నాణ నోటివెంట ఎన్నో సార్లు వెలువడ్డాయి, ఆ రోజుల్లో. అవి, ఆకలిబాధ అంటే ఏమిటో తెలీనివాడి మాటలు. అయితే ఆ సందర్భం వేరు. ఆ రోజులు గతంలో కలిసిపోయేయిప్పుడు!

ముష్టివాడు తన చేతిలోని రొట్టె ముక్క రెండు తుంపులు చేశాడు.

'ఇందా తీసుకో.' అని ఒక ముక్కని సూనాణకి అందించాడు.

ఆ రొట్టెముక్క గబుక్కున అందుకొని గబ గబ తిన్నాడు సూర్నాణ. పంపు దగ్గర నీళ్ళు తాగి త్రేవుమని త్రేన్చాడు. కృతజ్ఞతగా ముష్టివాడివంక చూశాడు.

'అన్నా! ఇకనుంచిక్కడ 'వడగాలి' వచ్చి చంపేస్తది. నేపోతన్నా. నువ్వు కూడా ఏ నీడకయినా జేరుకో.' అని చెప్పి ముష్టివాడు వెళ్ళిపోయాడు.

సూర్నాణ కాళ్ళు నడవనంటున్నాయి.

అయినా నడవక తప్పదు.

ఎండ మల మల మాడ్చేస్తూంది. మె... బజారుని వదిలిపెట్టి, ఎడమవైపు సందువెంట నడిచాడు సూర్నాణ.

ఎదురుగా పచ్చ చెట్లు; అవతలగా గుడిగోపురం కన్పిస్తూంది, తెల్లగా. ఆ గుళ్ళోకి కారు మీద భార్యతోవచ్చి పూజలు చేయించేవాడు సూర్నాణ, అప్పుడు. గుడి ముందు బారులుతీరి కూర్చుని వుండేవాళ్ళు ముష్టివాళ్ళు.

ఆ ముష్టివాళ్ళకి ఎన్నడూ పైసా విదిల్చిన చరిత్ర లేదు. అతనెప్పుడూ భార్య ఇవ్వబోతే వద్దని కసురుకునేవాడు.

అక్కడే...

సరిగా అక్కడే...

ఆ రోజు లక్షింపతి కలిశాడు సూర్నాణని. కలిసి, 'సూర్నాణా! బాగున్నావా' అని నోరారా పలకరించాడు. తాను సుఖంగానే వున్నాడట. వ్యాపారాలు మానేసి భూములు చూసుకుంటున్నాడట లక్షింపతి. 'ఇవాళ విజయవాడలో మా పెద్దాడి పెళ్ళి. నువ్వు తప్పకుండా రావాలి' అని బలవంతం చేశాడు లక్షింపతి. లక్షింపతి అమాయకుడు!

గుళ్ళో పూజ అయాక భార్యని కార్లో ఇంటికి పంపేసి తను లక్షింపతి కార్లోనే బయలుదేరాడు. కారు జోరుగా పోతూంది. వున్నట్టుండి—ఏదో అయింది. ఏమయిందో సరిగా తెలీదు గాని, కారు బోల్తాపడి

# భారతీయ చిత్రకారులు

రచన, చిత్రాలు: కాళిపు సోమరాజు

## పద్మశ్రీ హుసేన

శ్రీ మకబూల్ ఫిదా హుసేన్ ఇండోర్ ఆర్ట్సు కాలేజీలో ఒక సంవత్సరం మాత్రమే శిక్షణ పొందేరు. మిగతా తన జీవితాన్ని ప్రకృతి పాఠశాలలోనే గడిపేరు. ప్రకృతిని వీరు తన మనసులోనే మథించేరు, కేన్వాసుపై చిత్రించేరు.

సాయంకాలం కాగానే వీరు సైకిలెక్కుతారు. లాంతరు పుచ్చుకొని ఇండోర్‌లోగల ఒకానొక శూన్య ప్రదేశంలోకి వెళిపోతారు. పగటి సూర్య కాంతిలో చూసిన దృశ్యాల్ని లాంతరు వెలుతురులో రాత్రి చిత్రించేవారు. ఆనాటినుంచి ఈనాటి వరకు వీరు కళా క్షేత్రంలో అనేక మజిలీలు దాటిపోయేరు.



వీరి ప్రథమ చిత్రకళా ప్రదర్శనం 1950 లో బొంబాయిలో జరిగింది. తర్వాత ప్రపంచంలోగల పలు ప్రాంతాలలో వీరి చిత్రకళా ప్రదర్శనలు జరిగేయి. లలితకళా ఎకాడమీలో వీరు సభ్యులు. భారత ప్రభుత్వం వీరిని పద్మశ్రీ బిరుదంతో సత్కరించింది.

సృష్టిలో సహనానికి స్త్రీమూర్తి ప్రతిమూర్తి. నారీమణి నేత్రాలలో దయ, వాత్సల్యము, హృదయంలో ప్రేమ నిండి ఉంటాయి. స్త్రీలో సృజనశక్తి ఉంది. అందుకే వీరి దృష్టిలో మహిళామణి మహోన్నత స్థానాన్ని పొందింది

స్త్రీ, సాలెపురుగు, లాంతరు, గుర్రాలు, మబ్బుల్లోని సూర్యచంద్రులు వీరి చిత్రాలలో ప్రముఖ స్థానం ఆక్రమించుకొన్నాయి.

'త్రూ ది ఐస్ ఆఫ్ ఎ పెయింటర్' అనే ఫిల్మును వీరు నిర్మించేరు, దీనికి బెర్లిన్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో గొప్ప బహుమతి లభించింది.

## యువ

సచిత్ర మాస పత్రిక

ఆగస్టు 72 సంచిక నుండి

శ్రీ. ఆనందారామంగారి


**'విద్య'**

నవలను సీరియల్‌గా ప్రచురిస్తున్నాము.
పాఠకులు ఏజంటు వద్ద తమ కాపీని
ముందుగా రిజర్వు చేసుకోండి!

విడి సంచిక వెల: రూ. 1—50
సంవత్సర చందా రూ. 18—00
2 సంవత్సరాల చందా: 32—00
2 సం.ల చందా దీపావళి
ప్రత్యేక సంచికతో రూ. 40—00

**యువ**

5—9—88, పబ్లిక్ గార్డెన్ రోడ్,
హైదరాబాద్—1 (ఆం. ప్ర)




కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ-సికింద్రాబాదు-మధుర.
బెంగుళూరు

**35 సం॥ అనుభవం**

**వరి బీజము బుడ్డలు బీజకులు**
**మొదలగు వ్యాధులకు ఆపరేషన్**
**లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును**

వివరములకు:

**రావ్ అండ్ కో అనుపత్రి**

గౌలిగూడ సిటీ బస్ డిపో ఎదురుగా,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర
ఆఫీస్ ఫోన్: 42870  ఇంటి ఫోన్: 38344.


# నరవాసన

ప్రక్కనున్న వంట కాల్వలోకి దొర్లిపోయింది. అంతే! అంతే జరిగింది మరి!...

సూర్నాణ కళ్ళు తెరిచాడు. నెత్తి మీద చెట్టు నీడ చల్లగా వుంది.

అతని కళ్ళనిండా నీరు వుంది.

మనిషికి ప్రాణం మీద ఎంత మమకారం! పోయేదాకా ఏదయినా అంతేనేమో!

గుళ్ళో గంటలు గణ గణమని మోగుతున్నాయి.

గుడికి జనం వస్తున్నారు. బుట్టల్లో పళ్ళు, పసుపు, కుంకుమలు, అగరువత్తులూ తెస్తున్నారు. ఆడా, మగా, పిల్లలూ ముసలి వాళ్ళూ.

చాల టయిమయింది.

తను ఇక పోవాలి.

మరలా తనూ తన నరకయాతనా! తప్పదు మరి! కర్మ పరిపాకం అనుభవించక తప్పదు గదా! సూర్నాణకి ఒక్కటే కోరిక వుందిప్పుడు. పూర్వం వాసనలు ఇంకా పూర్తిగా పోలేదు. తను పోయేలోగ ఒకసారి తన భార్యని చూడాలి; మాట్లాడాలి. తన కొడుకులూ, కూతుళ్ళూ ఇప్పుడు ఏం చేస్తున్నారు? ఎట్లా వున్నారు? 'తను' ఎట్లా వున్నది? సుఖంగా వుందా? అని అడిగి తెలుసుకోవాలి. జన్మాంతర వాసనలు తనను ఇంకా వొదిలిపెట్టలేదు పూర్తిగా.

అరె!

అక్కడ నిలబడివున్నది ఎవరు?

ఆ కారు ప్రక్కన! ఇద్దరు ఆడమనుషులు. ఆ మనిషి! తన పెద్ద కోడలు సుభద్ర. ఆ రెండో మనిషి తన భార్య రాధ. రాధతో ఏదో చెప్పి కోడలు సుభద్ర వళ్ళబుట్ట తీసుకుని గుడి లోపలికి వెళ్ళిందివిన విసా.

భయం భయంగా దిక్కులు చూస్తూ నిలబడి వుంది. ఆ మొహం అంత దిగులుగా వుందేమిటి?

సూర్నాణ సమధికోత్సాహంతో లేచి గబగబా అటు వెళ్ళాడు.

'రాధా!' కీచుగా పిలిచాడు. ఆ పిలుపులో ఆప్యాయత, ప్రేమ, వేదనాను.

ఆమె అనుమానంగా సూర్నాణని చూసింది. గుచ్చి గుచ్చి చూసింది పదే పదే.

'నన్ను గుర్తించలేదా రాధా? నేను, నీ భర్త సూర్యనారాయణని.'

'మీరా!? మీరు...మీరు ఎట్లా వచ్చారు?' రాధ తత్తరపడింది.

'అవును. నేనే రాధా. నిన్ను చూడ...పించి యముడి దగ్గర పర్మిషన్ తీసుకు వొచ్చాను. చెప్పు. ఎట్లా వున్నావు? సుఖంగా వున్నావా? మన కొడుకులు మంచిగా చూసుకుంటున్నారా? నిన్ను. అమ్మాయిలెట్లా వున్నారు?'

ప్రశ్నల మీద ప్రశ్నలు. రాధ కళ్ళు వర్షించాయి. పమిట చెంగుతో కళ్ళొత్తుకుని వెక్కిళ్ళు పెట్టింది.

'చెప్పు రాధా. మళ్ళా ఏవరన్నా వస్తారు. త్వరగా చెప్పు.'

'ఏం చెప్పమంటారు?'

'అదే. నువ్వు సుఖంగా వున్నావా? పెద్దాడు నిన్ను ప్రేమగా చూసుకుంటాడా? మిగతా పిల్లలు—మనవాళ్ళు అంతా ఎట్లా వున్నారు?' అన్నాడు. రాధ భయంగా చూసి నోరు పెగల్చుకుని అంది. 'పెద్దాడు మీరు పోయాక పూర్తిగా మారిపోయాడు. ఇప్పుడంతా పెద్దకోడలుదే పెత్తనం. వాడు అది గీసిన గీటు దాటడు. ఇంత బ్రతుకు బ్రతికి నేను కోడలు దగ్గర ఒదిగి నిలబడి 'అత్తరికం' అనుభవిస్తున్నాను. మన పెద్దాడు మిగతావాళ్ళని అన్యాయం చేశాడు. వాళ్ళు పనికిరానివాళ్ళుగా తయారయి దేశాలు పట్టి పోయారు. ఆడపిల్లలు అత్తారిళ్ళలో అగచాట్లు పడుతున్నారు. వీడు వాళ్ళ సంగతి పట్టించుకోడు. కట్నాల దగ్గర గొడవ లుండిపోయేయి. వాడికేం తక్కువని? అయినా సరే. పెద్దాడిది అదొక ధోరణి. వాడు పూర్తిగా మారిపోయాడు. ఎంత సేపూ తన పెళ్ళాం, తనూ, తన పిల్లలూ ఇదే వాడి ధోరణి. నేను తిన్నానో లేదో అని కూడా అడగటానికి వాడికి ఏనాడూ నోరు రాదు. పెద్దాడు నన్ను చూస్తే చాలు చిటపట లాడుతాడు. అంతా నా ఖర్మ! మీకేం? మహారాజులు. చీకూ చింతా లేకుండా మీ దార్ని మీరు పోయారు. ఏమయినా మళ్ళీ మీరు వచ్చారు. నాకు కొండంత బలం వచ్చింది. అదే నేను...'

చెప్తూ చెప్తూన్న రాధమ్మ అనుమానం వచ్చి ప్రక్కకి తిరిగి చూసింది.

అక్కడ సూర్నాణ లేదు.

వాసనా బంధం పటాపంచలయిపోయిన సూర్నాణ ఆత్మ ఆ నరికియ మలోకపుదారిని సగం అధిగమించి ముందుకు దూకుతూంది.

గుండెలు జలదరించిన రాధమ్మ అక్కడ నిలబడలేక గబ గబా కోడలుకోసం గుళ్ళోకి నడిచింది, కాళ్ళు గజగజ వణకుతూ వుండగా.

●